TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 182 సోమవారం 24-02-2025 పేజీలు : 06 వేల : 05/-

## ఆలయ స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్





యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆలయంలో దివ్యవిమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేకంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్‌తో కలిసి సంప్రోక్షణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు సీఎం. 108 కలాశాల్లో 40 జీవ నదుల నుంచి సేకరించిన పవిత్ర జలాలతో సంప్రోక్షణ చేశారు.ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు.యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశ్వీరాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు.ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హోమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్టించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్ష్మి, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి.మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు ప్రారంభించారు. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు పూర్తి చేశారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం లేదు. నానో టెక్నాలజీతో 24 క్యారెట్ల బంగారం తాపడంతో 50 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేశారు.

## ఏపీ డిప్యూటీ సీఎం

## పవన్ కళ్యాణ్‌కు వైద్య పరీక్షలు



పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఆయన ఆరోగ్య పరిస్థితిపై అందరి దృష్టి ఉంది. బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొంటారని జనసేన పార్టీ కార్యాలయం ప్రకటించడం ఆయన అభిమానులకు కొంత ఊరట. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా, స్కానింగ్, సంబంధిత పరీక్షలు నిర్వహించగా, వైద్యులు కొన్ని సూచనలు చేశారు. మరికొన్ని వైద్య పరీక్షలు అవసరం ఉన్నందున, ఈ నెలాఖరులో లేదా మార్చి మొదటి వారంలో ఆయన మిగతా పరీక్షలను చేయించుకోనున్నారు.పవన్ కళ్యాణ్ గత కొంతకాలంగా సయాటికాతో బాధపడుతున్నారు. అందుకే ఆయన ఇటీవల సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శిస్తే ఆరోగ్యం నమవుతుందని భావించే, కేరళ, తమిళనాడులోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలను సందర్శించారు. తాజాగా ప్రయాగరాజ్‌కు వెళ్లి పుణ్య స్నానం కూడా ఆచరించి వచ్చారు. అయితే ఒక్కసారిగా పవన్ కళ్యాణ్ అపోలో హాస్పిటల్‌కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడంపై అభిమానంలో కొంత ఆందోళన నెలకొంది.ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలకు పవన్ కళ్యాణ్ హాజరవుతారని ఆయన కార్యాలయం ప్రకటించింది. అయితే, వైద్యుల సూచనల మేరకు ఆయన ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించ నున్నారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేసే అవకాశం ఉంది. అయితే, ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పవన్ కళ్యాణ్ త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి విధుల్లో పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఆయన ఆరోగ్య పరిస్థితిపై అందరి దృష్టి ఉంది. బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొంటారని ప్రకటించడం ఆయన అభిమానులకు కొంత ఊరట. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

## రాజలింగమూర్తి హత్య కేసును చెందించిన పోలీసులు

### - నిందితుల నుంచి 2 కత్తులు, 2 రాడ్లు, 5 బైక్‌లు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం



భూపాలపల్లిలో ప్రకంపనలు రేపిన రాజలింగమూర్తి హత్య కేసును పోలీసులు చేధించారు. ఈ హత్యలో మొత్తం 10 మంది పాత్ర ఉన్నట్లు గుర్తించారు. వారిలో ఏడుగుర్ని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. భూమికి సంబంధించి తలెత్తిన వివా దంతోనే రాజలింగమూర్తిని ప్రత్యర్థులు హతమార్చారని పోలీసుల విచారణలో వెల్లడైంది.సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యకు ముందే ప్లాన్ చేసిన నిందితులు.. వరంగల్‌లోని కాశీబుగ్గలో కత్తులు, రాడ్లు కొనుగోలు చేసినట్లు భూపాలపల్లి పోలీసులు ఆధారాలు సేకరించారు. నిందితుల నుంచి 2 కత్తులు, 2 రాడ్లు, 5 బైక్‌లు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు కలిసి హత్య చేయగా.. ఇద్దరు రెక్కీ నిర్వహించారు. మరో ముగ్గురు.. నిందితులకు సహాయం చేసినట్లు పోలీసులు తేల్చారు.రాజలింగమూర్తి హత్య కేసుకు సంబంధించి భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కీలక విషయాలు వెల్లడించారు. రాజలింగమూర్తి హత్యకు భూవివాదమే కారణమని తెలిపారు. ఎకరం భూమి విషయంలో సంజీవ్, రాజలింగమూర్తి మధ్య కొన్నాళ్లుగా భూవివాదం కొనసాగుతుందని చెప్పారు. ప్లాన్ ప్రకారం కంట్లో కారం కొట్టి కత్తులతో పొడిచి రాజలింగమూర్తిని హత్య చేశారన్నారు ఎస్పీ కిరణ్.రాజలింగమూర్తి హత్యకు కొత్త హరిబాబు అనే వ్యక్తి ప్లాన్ చేసినట్లు గుర్తించామన్నారు ఎస్పీ కిరణ్. ప్రధాన నిందితుడు సంజీవ్‌కు హరిబాబు సపోర్ట్ చేశారని.. పరారీలో ఉన్న ఆయన కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. రాజలింగమూర్తి మర్డర్‌కు సంబంధించి ఇతర కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతుందన్నారు ఎస్పీ కిరణ్. ఈ నెల 19న రాత్రి సుమారు 7 గంటల సమయంలో రాజలింగమూర్తి హత్యకు గురైన విషయం తెలిసిందే.

## డబ్బా పాలు తాగిన కవల పిల్లలు మృతి



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తీవ్ర హృదయవిదారకర సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. కలుషితమైన డబ్బా పాలు తాగిన కవల పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. తల్లి చేత డబ్బా పాలు తాగిన కవలలు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఆ కుటుంబానికి తీవ్ర గర్భశోకాన్ని మిగుల్చారు.ఈ విషాద సంఘటన గణపురం మండలం గొల్లపల్లి గ్రామంలో జరిగింది. డబ్బా పాలు వికటించి నాలుగు నెలల కవల పిల్లలు మృతి చెందారు. మర్రి లాస్య శ్రీ %-% అశోక్ దంపతులకు రెండవ సంతానంలో కవల పిల్లలుగా పాప, బాబు జన్మించారు. పిల్లలకు తల్లి పాలు సరిపోకపోవడంతో డబ్బా పాలు పట్టిస్తూ పిల్లలా అలనా పాలన చూసుకుంటున్నారు. శనివారం ఉదయం నుండి పిల్లలకు రెండుసార్లు డబ్బా పాలు పట్టించి పడుకోబెట్టారు. మధ్యాహ్నం వరకు పిల్లల్లో ఉలుకు పలుకు లేదు. ముక్కుల్లో నుంచి పాలు బయటకు వచ్చి విగతజీవిగా కనిపించారు. దీంతో కంగారు పడ్డ తల్లి పిల్లలను లేపేందుకు ప్రయత్నించింది. చివరికి బోరున విలపిస్తూ జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించేలోపే పిల్లలు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## తెలంగాణలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దీనికోసం రేవంత్ ప్రభుత్వం.. అదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం లభించనుంది.. అయితే.. అనుమతులకు ముందు నాణ్యత, ప్రమాణాలపై సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకోనుంది. ఆయా కంపెనీలు.. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సెల్ఫ్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ ప్రకటనలో తెలిపింది.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దీనికోసం రేవంత్ ప్రభుత్వం.. అదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం లభించనుంది.. అయితే.. అనుమతులకు ముందు నాణ్యత, ప్రమాణాలపై సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకోనుంది. ఆయా కంపెనీలు.. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సెల్ఫ్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ ప్రకటనలో తెలిపింది.అయితే.. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వనున్నారు. ఇదిలాఉంటే.. గతంలో తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్మకోవడానికి టీజీ బీసీఎల్అనుమతులు ఇవ్వడం జరిగింది. అనుమతులు పొందిన సోమ్ డిస్టిలరీస్ పై పలు ఆరోపణలు రావడంతో ఈ కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. సోమ్ డిస్టిలరీస్ పై వచ్చిన ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే. కొత్తగా అనుమతులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్ ను ఆదేశించింది.

# అక్రమ కట్టడాలను కలెక్టర్ ఆదేశాల మేరకే కూల్చివేశారు



**గొల్లపెల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 23 :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో రెడ్డి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ.అక్రమ నిర్మాణాలలు కూల్చివేతల పై తమ పార్టీ గాని నాయకులకు గాని సంబంధం లేదని తేల్చి చెప్పారుపేద వారి వద్ద నుండి దళారులు డబ్బులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని .....ఒక పత్రికలో రావడం నిజం కాదని ఎవరికైనా డబ్బులు ఇచ్చి ఉంటే నిర్మించిన ఇళ్లను ధ్వంసం చేసినప్పుడు డబ్బులు తీసుకున్న వారిని నిలదీసే వారు అని అన్నారు. అక్రమ కట్టడాలని కూల్చామని అధికారులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఆదేశాలు జారి చేశారు అని ప్రచారం చేయడం అటువంటి నిరాధారణ ఆరోపణలు ఎమ్మెల్యే మీద చేయడం సరి కాదుఅన్ని హెచ్చరించారు. స్వయాన ఎమ్మెల్యే ప్రభుత్వ భూమిని కేటాయించి ఇళ్లను నిర్మాణం చేయిస్తాను అని చెప్పడం అటువంటి నాయకుని మీద పేద వారి ఇళ్లను కూల్చామని ఆదేశాలు జారి చేశాడు అనడం సరి కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు.మరోసారి పార్టీ మీద ఆరోపణలు చేస్తే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. మమ్మల్ని గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఎన్నో ఆశలు చూపించిన కాంగ్రెస్ పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ కొరకు లక్ష్మణ్ కుమార్ కొరకు గత పది సంవత్సరాలుగా కష్టపడుతూనే వచ్చాం అన్నారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూనే వచ్చాం అటువంటి మా మీద ఆధారాలు లేకుండా కావాలని నిందలు వేయడం సరికాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పుర పాటి రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర గంగాధర్, కాసరపు అరవింద్ గౌడ్,రెవెళ్ళ లింగన్న, లంబ లక్ష్మణ్ చెవుల మద్ది గంగాధర్ ,చిర్ర దిలీప్ ,వెంకటేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పురం శెట్టి గౌతం, నేరెళ్ళ మహేష్ ,కంది వెంకటేష్ నల్ల రామ్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్షలు



**ముధోల్ (మనవెలుగు) ఫిబ్రవరి 23 :** మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,జ్యోరిబా పూలే గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్షలు ప్రశాంతం జరిగాయి ఉదయం నుండే ఆయా గ్రామాల నుండి 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాసేందుకు విద్యార్థులు తమ పోషకులతోని పరీక్షకేంద్రానికి చేరుకున్నారు .ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పరీక్ష కేంద్రం లో 590 విద్యార్థులకు గాను574 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరుకాగా 15మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ చీప్ సూపర్డెంట్ నర్సింహారెడ్డి తెలిపారు.డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా శ్రీనివాస్ వ్యవహరించినట్లు వివరించారు. అలాగే జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలో 236మంది విద్యార్థులకు గాను 234 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 2విద్యార్థులు గైర్హాజరు అయ్యినట్లు ప్రిన్సిపాల్ ,చిప్ సూపర్డెంట్ అమృత తెలిపారు,డిపార్ట్మెంటల్ అపిసర్ గా శిరీష వ్యవహరించినట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగాయి.

# చైనాలో కొవిడ్ మాదిరి కొత్త వైరస్ గుర్తింపు




చైనాలో కొవిడ్ మాదిరిగా ఉన్న కొత్త వైరస్‌ను పరిశోధకులు గుర్తించారు. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే ముప్పు ఉన్నట్టు భావిస్తున్నారు. గబ్బిలాల్లో గుర్తించిన ఈ కొత్త వైరస్‌ను హెచ్‌కేయూకోవ్ 2 గా పేర్కొన్నారు. ఇది కొవిడ్ 19 కి కారణమైన సార్స్ కొవి2 ను పోలి ఉన్నట్టు పరిశోధనల్లో గుర్తించినట్టు హాంకాంగ్‌కు చెందిన సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తన కథనంలో పేర్కొంది. గబ్బిలాల్లో కరోనా వైరస్‌లపై విస్తృత పరిశోధనలు చేసి 'బ్యాట్ ఉమెన్ 'గా పేరొందిన ప్రఖ్యాత వైరాలజిస్టు షీ ఝెంగ్‌లీ ఈ పరిశోధన బృందానికి సారథ్యం వహించారు. ఇందులో గాంఘ్జౌ లేబొరేటరీ , గాంఘ్జౌ అకాడమీ ఆఫ్ సైన్సెస్, వుహాన్ విశ్వవిద్యాలయంతోపాటు వుహాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి చెందిన శాస్త్రవేత్తలు భాగస్వాములుగా ఉన్నారు. ఈ పరిశోధనకు సంబంధించిన పరిశోధన పత్రం సెల్ జర్నల్‌లో సమీక్షకు ఉంచినట్టు కథనంలో పేర్కొన్నారు. ఈ వైరస్ మెర్బెకోవైరస్‌తోపాటు ప్రాణాంతక మెర్స్‌కోవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) ఉప రకానికి చెందినదిగా గుర్తించారు. ఇది హెచ్‌కేయూ5 కరోనా వైరస్ సంతతికి చెందినదిగా పేర్కొన్నారు. ఈ వైరస్‌ను తొలుత హాంకాంగ్ లోని జపనీస్ పిపిస్ట్రెల్ రకం గబ్బిలాల్లో గుర్తించారు. తాజా పరిశోధన ప్రకారం హెచ్‌కెయు 5 కొవి2 నేరుగా లేదా మాధ్యమ జీవుల ద్వారా మనుషులకు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వైరస్ సామర్థం కొవిడ్ 19తో పోలిస్తే తక్కువేనని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# అది ముడుపుల పథకం

**వాషింగ్టన్ :** 'వోటర్ల సంఖ్య' పెంపు కోసం భారత్‌కు 21 మిలియన్ డాలర్ల నిధులు సమకూర్చడాన్ని 'ముడుపుల' పథకంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. ప్రస్తుతం రద్దు చేసిన ఆ ఆర్థిక సహాయంపై పూర్వపు బైడెన్ ప్రభుత్వంపై విమర్శల పరంపరను ట్రంప్ కొనసాగించారు. వాషింగ్టన్ డిసిలో గురువారం రిపబ్లికన్ గవర్నర్ల సంఘం సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఆ వ్యాఖ్యలు చేశారు. 'భారత్‌లో వోటర్ల సంఖ్య పెంపు కోసం 21 మిలియన్ యుఎస్ డాలర్లా? భారత్‌లో వోటర్ల సంఖ్య పెంపును మనం ఎందుకు పట్టించుకోవాలి? మనకు తగినన్ని సమస్యలు ఉన్నాయి. మన వోటర్ల సంఖ్య పెంపును మనం కోరుకోవాలి' అని ట్రంప్ అన్నారు. 'అనేక కేసుల్లో మనం దేని గురించి మాట్లాడుకుంటున్నామో ఎవరికీ తెలియదు. అది ముడుపుల పథకం. అక్కడ ఏమి జరుగుతోందో ఎవరికీ తెలియదు' అని ఆయన పేర్కొన్నారు. ఆ ఆర్థిక సహాయాన్ని ట్రంప్ ప్రశ్నించడం ఇది వారంలో మూడవ సారి. భారత్‌లో వోటర్ల సంఖ్య పెంపుదల నిమిత్తం ఎన్నికల కమిషన్‌కు యుఎస్ ఎయిడ్ 21 మిలియన్ డాలర్లు సమకూర్చిందని ఎలాన్ మస్క్ సారథ్యంలోని ప్రభుత్వ సామర్థ సంస్థ (డోజ్) వెల్లడించిన కొన్ని రోజుల తరువాత ట్రంప్ ఆ వ్యాఖ్యలు చేశారు.

# ఇంకెక్కడి బ్రిక్స్..చచ్చిపోయింది ట్రంప్ ప్రేలాపనలు

**వాషింగ్టన్ :** అధిక సుంకాలు విధిస్తానని తాను చేసిన హెచ్చరికలతో బ్రిక్స్ విచ్ఛిన్నమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. బ్రిక్స్ భారత్ సహా పది దేశాలతో ఏర్పడిన అంతర్ ప్రభుత్వ సంస్థ. ఇందులో మన దేశంతో పాటు బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సభ్య దేశాలు. బ్రిక్స్ దేశాలు డాలర్‌ను బలహీనపరుస్తున్నాయని, అందుకే 150 శాతం సుంకాలు విధిస్తానని తాను హెచ్చరించానని ట్రంప్ చెప్పారు. 'బ్రిక్స్ దేశాలు డాలర్‌ను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాయి. కొత్త కరెన్సీని సృష్టించాలని అనుకుంటున్నాయి. డాలర్‌ను బలహీనపరుస్తామని ఏ బ్రిక్స్ సభ్యదేశం చెప్పినా దానిపై 150 శాతం సుంకం విధిస్తానని నేను అధికారంలోకి రాగానే అన్నాను. మీ వస్తువులు మాకు అవసరం లేదని చెప్పాను. దీంతో బ్రిక్స్ దేశాలు కకావికలమై పోయాయి' అని తెలిపారు. 150 శాతం సుంకం విధిస్తామని తాను చెప్పిన తర్వాత బ్రిక్స్ నోట మాట రాలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. వాటికి ఏం జరిగిందో తనకు తెలియదని, కానీ వాటి నుండి ఎలాంటి స్పందన రాలేదని చెప్పారు. కాగా డాలర్‌తో అటలాడాలని అనుకుంటే వంద శాతం సుంకాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ నెల 13న ట్రంప్ బ్రిక్స్ దేశాలను హెచ్చరించారు. బ్రిక్స్ జీవం కోల్పోయిందని వ్యాఖ్యానిం చారు. అమెరికా డాలర్ స్థానంలో ఏ ఇతర కరెన్సీని ప్రవేశపెట్టాలని వారు అనుకున్నా వారితో వాణిజ్యం నెరపబోమని బెదిరించారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు కూడా ట్రంప్ ఇలాంటి హెచ్చరికలే చేశారు. గత సంవత్సరం జరిగిన 15వ బ్రిక్స్ సదస్సు ప్లీనరీ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్ ప్రాధాన్యతను తగ్గించాలని పిలుపునిచ్చారు. బ్రిక్స్ దేశాలు జాతీయ కరెన్సీలలోనే పరిష్కారాలను విస్తరించుకోవాలని, బ్యాంకుల మధ్య సహకారాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు.

# గాజాలోకి మొబైల్ ఇండ్లు

**గాజా :** ఇజ్రాయిల్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా సహాయ ట్రక్కులు గాజాలోకి ప్రవేశిస్తున్నాయి. అందులో భాగంగా 15 మొబైల్ ఇండ్లు తో కూడిన సహాయ ట్రక్కులు ఈజిప్ట్ నుంచి గాజాకు వస్తున్నాయని ఈజిప్ట్ మీడియా తెలిపింది. మొత్తంగా ఐదు ట్రక్కులు, బుల్డోజర్ ఈజిప్ట్ వైపు గల రాఫా క్రాసింగ్‌ను దాటి కరీం అబూ సలేం టెర్మినల్ వద్దకు వచ్చాయని, ఇక గాజాలోకి అనుమతించడమే తరువాయని ఈజిప్ట్ టెలివిజన్ చానెల్ అల్ కహెరా న్యూస్ తెలిపింది. కాగా గాజాలోని పాలస్తీనా అధికారుల నుండి దీనిపై వెంటనే ఎలాంటి సమాచారం అందలేదు. మరోవైపు గాజాలో పోలియో వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు ప్రారంభం కావాల్సి వుంది. ఇప్పటికే పోషకాహారం లేక దుర్భర స్థితిలో వున్న చిన్నారులకు కేవలం ఇలా వ్యాక్సిన్లు అందిస్తే సరిపోదని, వారికి సమతుల ఆహారం అందించాల్సి వుందని సేవ్ ది చిల్డ్రన్ సంస్థ పేర్కొంది. హమాస్ తమ చెరలో వుండగా ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన నలుగురు బందీల మృతదేహాలను గురువారం అప్పగించింది. ఖాన్ యూనిస్ నగరంలో ఈ అప్పగింత కార్యక్రమం జరిగింది. షిరి, యార్డెన్ బీబాస్ వారి ఇద్దరు కుమారులను ఆనాడు హమస్ బందీలుగా తీసుకెళ్ళింది. అయితే వారిలో తండ్రిని గత కాల్పుల విరమణ సందర్భంగా విడుదల చేసింది. బందీలుగా వారిని అదుపులోకి తీసుకున్నపుడు పిల్లల వయస్సు అరియల్ (4), కిఫిర్ (9మాసాలు)గా వుంది. వీరు ముగ్గురు ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిలోనే మరణించారని హమాస్ వెల్లడించింది. హమస్ బందీల్లో కిఫిర్ అత్యంత పిన్న వయస్కుడు. 2023 నవంబరులో హమాస్ ఈ మేరకు ప్రకటన చేసింది. అయితే ఈ మరణాలను ఇజ్రాయిల్ అధికారులు ధృవీకరించలేదు. చివరి నిముషంలో కూడా వారు మరణించారని అంగీకరించడానికి కొంతమంది తిరస్కరించారు.

# రాజస్థాన్ అసెంబ్లీలో గందరగోళం..
## అసెంబ్లీలోనే నిద్రపోయిన ఎమ్మెల్యేలు



**జైపూర్ :** రాజస్థాన్ అసెంబ్లీలో శుక్రవారం గందరగోళం నెలకొంది. నిన్న ఆ రాష్ట్ర మంత్రి అవినాశ్ గెహ్లాట్ అసెంబ్లీలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరుతో గత ప్రభుత్వం వర్కింగ్ వుమెన్స్ హాస్టళ్లను ప్రారంభించిందని మంత్రి పేర్కొన్నారు. అయితే అలా చెప్పే సమయంలో.. దాదీ (బామ్మ) ఇందిరిగాంధీ అని మంత్రి వ్యాఖ్యానించారు. అయితే ఆ వ్యాఖ్యలను మంత్రి ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో ఆందోళన చేసిన ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. అనంతరం సభను సోమవారం ఉదయం 11 వరకు వాయిదా వేశారు. ఎమ్మెల్యేలు సస్పెండ్ చేసిన అనంతరం సభలోనే ధర్నా చేస్తున్నట్లు ప్రతిపక్షనేత టికారం జుల్లీ చెప్పారు. దీంతో ఆ ఎమ్మెల్యేలందరూ శుక్రవారం రాత్రంతా అసెంబ్లీలోనే నిద్రపోయారు. కాగా, మంత్రి అవినాశ్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్షనేత టికారం జుల్లి డిమాండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో గోవింద్ సింగ్ దోస్తారా, రాంకేశ్ మీనా, అమిన్ కాగ్జి, జాకిర్ హుస్సేన్, హకమ్ అలీ, సంజరు కుమార్‌లు ఉన్నారు.

# 22 మంది మత్స్యకారులను
## భారత్‌కు అప్పగించనున్న పాకిస్తాన్

**ఇస్లామాబాద్:** జైలు నుండి విడుదలైన 22 మంది మత్స్యకారులను భారత్‌కు అప్పగించనున్నట్లు మీడియా శనివారం తెలిపింది. మత్స్యకారుల పదవీకాలం పూర్తికావడంతో శుక్రవారం కరాచీలోని మాలిర్ జైలు నుండి విడుదలైనట్లు పేర్కొంది. మత్స్యకారులను లాహోర్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఈధి ఫౌండేషన్ చైర్మన్ ఫైసల్ ఈది పేర్కొన్నారు. అక్కడి నుండి వారు భారత్‌కు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తారని అన్నారు. అప్రయత్నంగా అంతర్జాతీయ జలాల్లో సరిహద్దులు దాటిన మత్స్యకారుల పట్ల ఇరుదేశాలు దయతో కూడిన విధానాలను అవలంబించాలని ఈది అభ్యర్థించారు.వాఘా సరిహద్దు ద్వారా వారిని పాక్ అధికారులు భారత్‌కు అప్పగించనున్నారని, అన్ని ప్రక్రియలు పూర్తిచేసిన తర్వాత భారత అధికారులు వారిని స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తారని మీడియా తెలిపింది. మత్స్యకారులు సరిహద్దులను గుర్తించకపోవడంతో ఇరువైపులా ఈఅరెస్టులు జరుగుతున్నాయని పేర్కొంది. జనవరి 1న ఇరుదేశాలు వెల్లడించిన ఖైదీల జాబితా ప్రకారం.. పాకిస్తాన్ జైళ్లలో మొత్తం 266 మంది భారత ఖైదీలు (49 మంది పౌరులు, 217 మంది మత్స్యకారులు) ఉన్నారు. భారత్ జైళ్లలో 462 మంది పాకిస్తాన్ ఖైదీలు (381 మంది పౌరులు, 81మంది మత్స్యకారులు) తెలిపింది.

# రేవంత్ రెడ్డి జుట్టు ఏపీ సీఎం చంద్రబాబు చేతిలో ఉంది

## - ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



**నిజామాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** బనకచర్ల ప్రాజెక్టు వెనుక కుట్ర దాగి ఉందని, ప్రజా భవన్ లో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం తర్వాత చంద్రబాబు ప్రకటన చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు ప్రజా భవన్ లో సమావేశం అనంతరం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు చేపడుతామని ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బ్రీఫ్ చేసిన తర్వాతనే ఈ ప్రకటన వచ్చింది. గోదావరి నుంచి 200 టీఎంసీలు తరలించడానికి ఏపీ బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోంది. తెలంగాణ దగ్గరి నుంచి నీటిని ఏపీ ఎత్తుకపోతుంటే చేతకాని సీఎం రేవంత్ రెడ్డి చూస్తూ నిలబడ్డారు. ఎందుకంటే నోట్ల బ్యాగుతో దొరికిన రేవంత్ రెడ్డి జుట్టు ఏపీ సీఎం చంద్రబాబు చేతిలో ఉంది. చంద్రబాబుకు కేంద్రం మద్దతు ఉంది. అందుకే కేంద్రం, ఏపీ ఎలా చెబితే రేవంత్ రెడ్డి అలా ఆడతారు. తెలంగాణ మంచి కోరినట్లయితే చంద్రబాబు ప్రాజెక్టు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖ ఎందుకు రాయడం లేదు. రాష్ట్రానికి నష్టం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టుల్లో కేసులు వేయకపోవడంతో అనుమానాలు నిజమయ్యాయి. ఆనాడు ఏపీ ప్రాజెక్టులు చేపడితే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు రాశారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతుల కంటే చంద్రబాబుపై ఎక్కువ ప్రేమ ఉందా. ఈ విధంగా గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా . రాష్ట్ర రైతుల ఉసురు తీసి గోదావరి, కృష్ణా జలాలు ఏపీకి ఇచ్చి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా ?. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి రాయాలి. అవసరమైతే కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయాలి.

# అక్రమ నిర్మాణాల పై అధికారులు ఉక్కుపాదం



**గొల్లపెల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని రామాలయం గుట్ట వెనుక ప్రాంతంలో అక్రమ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపారు. మండలంలోని సర్వే నెంబర్ 735, 544,814 లో గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాగా శుక్రవారం కలెక్టర్ సత్య ప్రసాద్ వాటిని సందర్శించారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో యుద్ధ ప్రతిపదికన శనివారం ఎమ్మార్వో వరందన్ పంచాయతీ సిబ్బంది పోలీసుల బందోబస్తు నడుమ జెసిబిలతో అక్రమ నిర్మాణ కట్టడాలను తొలగించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా అందులో 20 పైగా ఇండ్లు పశువుల పాకాలు నిర్మించారు. దీనితో వాటిని ఖాళీ చేయాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వారికి నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇల్లు కూల్చివేయడంతో బాధితులు తీవ్ర ఆవేదనతో దుఃఖించారు. సర్వేనెంబర్ 735 గల ప్రభుత్వ స్థలం లో సామాన్యలకు ఒక్క న్యాయం బడా బాబు లకు ఒక్కలాగా అధికారులు వేవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా గొల్లపల్లి మండలంలో అక్రమ కట్టడాల నిర్మాణాలకు కూల్చివేత హార్ట్ టాపిక్ గా మారింది.

# ఆర్జీయూకేటీలో 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కార్యక్రమం ప్రారంభం



**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, బాసర 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కార్యక్రమాన్ని ప్రారంభించింది, ఇది ఐక్యరాజ్యసమితి యొక్క ప్రపంచ ఎజెండాకు అనుగుణంగా ఉంది. ఈ కార్యక్రమాన్ని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓయస్డీ) ప్రొఫెసర్ ఇ. మురళీ దర్శన్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏవో శ్రీ రణధీర్ సాగి, ఇతర సంబంధిత అధికారుల సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు. 17ఎస్డీజీలను కార్యక్రమం స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం, ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడం, అందరికీ మెరుగైన భవిష్యత్తును నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలిపారు. ఆర్జీయూకేటీ విద్యార్థులు 17 అంశాల్లో 10 అంశాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలన, స్థిరమైన వ్యవసాయం, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య సమగ్ర సమాన విద్యను అందించడానికి తగిన ఆలోచనలు చేయాలని సూచించారు. స్థిరమైన మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, వాతావరణ మార్పు దాని ప్రభావాలను పరిష్కరించడం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఆర్జీయూకేటీ స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి మరియు 17 ఎస్ డీజీ లను సాధించడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను గెలిపించుకుందాం

## - హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్



**కూకట్పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** బీసీలు చైతన్యవంతులు కావాలి మన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం అగ్రవర్ణాల ఆదిపత్యానికి అడ్డుకట్ట వేయాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను గెలిపించాలి ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను అధిక మెజారిటీతో గెలిపించి బీసీల సత్తా ఏంటో చాటుదామని మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పూటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ సంఘం నాయకులతో కలిసి ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీసీలను గెలిపించి బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడాలని అగ్రవర్ణ కులాల ఆధిపత్యాన్ని అణచివేయాలన్నారు. అఖిల భారత హిందూ బీ సి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ మాట్లాడుతూ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదంతో చైతన్యవంతులై రాజ్యాధికారం కోసం ముందుకు సాగాలన్నారు. పూల రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశం లో నియోజకవర్గం కోఆర్డినేటర్ ల్లు నాగిశెట్టి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి చెప్పాలి



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** అసెంబ్లీలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచించారు. శనివారం బైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాతున్నాయని, పనులు పేపర్ కి పరిమితమవు తున్నాయన్నారు. హామీల నెరవేర్చకపోవడం వల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భయపడి కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాల్లో పోటీకి దూరంగా ఉందన్నారు. రుణమాఫీ పేరిట గద్దెనెక్కిన సర్కార్ రైతులకు రుణమాఫీ చేయకుండా అన్యాయం చేసిందన్నారు. అప్పటి ఇప్పటి ప్రభుత్వాల హాయంలో గ్రామపంచాయతీలకు నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ డబ్బులతో రాష్ట్ర మంత్రులు పెత్తనం చేస్తున్నారన్నారు. ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ కు అధికారమిచ్చిన పరిపాలన వ్యవహారంలో, దోపిడీలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. తెలంగాణ ఉద్యమకారుల, సకల జనుల మార్పు బిజెపితోనే సాధ్యమన్నారు. రాజ్యాంగం మేధావులను, ఉపాధ్యాయులను, పట్టభద్రులను ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు శాసనమండలి ఏర్పాటుచేసి సరియైన గౌరవం ఇచ్చిందన్నారు. ప్రశ్నించే గొంతుక కు ఓటు వేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయడం లేదని, ఇప్పటివరకు ఐదు డిఏలు అందలేదని, 370 జీవో ద్వారా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. 20 వేల దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయంటే ప్రభుత్వాల నిర్లక్ష్యం అద్దం పడుతుందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు సంవత్సరాలుగా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికల్లో బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యకు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. బీజే ఎల్. పి నేత మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎం. పి. గోడెం నగేష్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై మండి పడ్డారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే బైంసా మున్సిపాలిటీ బిజెపి కైవసం...**పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే బైంసా మున్సిపాలిటీని ఖ చ్చితంగా కైవసం చేసుకుంటామని, ఎమ్మెల్యే పవా ర్ రామారావు పటేల్ అన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలు, ఒక ఎం. పి. స్థానం, ఒక ఎమ్మెల్యే స్థానం తో నాలుగు ఓట్లు మన సొంతం అవుతాయని ఇక ఎన్నికల్లో గెలుపు ఖాయం అవుతుందన్నారు..కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగాలకు లక్షల్లో... ఓట్లు మాత్రం వేయిలల్లో

## - ఎంఎల్సీ ఎన్నికల పట్ల పట్టభద్రులకు అవగాహన లోపమా...?




**మనవెలుగు స్పెషల్ ఫోకస్ :** జాతీయ పార్టీల మద్దతుతో బరిలోకి దిగిన ఎంఎల్సీ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ అసలు ఈ ఎన్నికలు ఎందుకోసం అని అర్థం కానీ పట్టభద్రులు కూడా ఉన్నారు అనడానికి నిదర్శనం ఏవైనా ప్రభుత్వ కొలువుల అప్లికేషన్లను గమనిస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ప్రభుత్వ కొలువు అనగానే లక్షల్లో వచ్చే అభ్యర్థనలు మరి ఈ ఎన్నికలలో సంఖ్య ఎందుకు ఇలా తగ్గిపోయిందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఎమ్మెల్యే ఎంపీ ల ఎన్నికల్లో ముందస్తుగా ఓటును నమోదు చేసుకునే ప్రక్రియ ఉన్నట్టుగా ఇందులోనూ ఉన్నప్పటికీ ఎందుకో పట్టభద్రుల ఆసక్తి కనిపించడం లేదని కొన్ని సర్వేలు చెబుతున్నట్టు సమాచారం. ఉత్తర తెలంగాణలో ఎమ్మెల్సీ ఓటర్ల ఫైనల్ లిస్ట్ విడుదలైన నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్లు 3,55,159 మంది కాగా టీచర్ ఓటర్లు 27,088 మందిగా తేలింది. కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల ఓటర్లు 355159 మంది, టీచర్ ఓటర్లు 27088 మంది ఉన్నారు. దీన్ని బట్టి ఆలోచిస్తే ఉమ్మడి నాలుగు జిల్లాల్లో సగటున లక్ష మంది పట్టభద్రులు కూడా లేరా అనే అనుమానం వ్యక్తం అవుతుంది.

**అవగాహన లోపమే ఇందుకు కారణమా...?**

ప్రతీ పల్లెటూరులో కనీసం డిగ్రీ పూర్తి చేసిన వారు కోకొల్లలు కాగా ప్రభుత్వ ఉద్యోగాలపై ఆశలు వదులుకొని వ్యవసాయ రంగం, అలాగే వివిధ రంగాలపై ఆసక్తి చూపించడం రోజూ వార్తల్లో వింటూనే ఉన్నాం.. కాగా పల్లెల్లో ఉన్న పట్టభద్రుల విషయంలో అవగాహన ఉండి కూడా ఓటు నమోదు చేసుకోకపోవడమా లేదా అవగాహన లోపమా అనేది స్పష్టత లేదు. పట్టభద్రుల సమస్యలను పరిష్కారం చేస్తాం అంటూ ప్రచారానికి వస్తున్న నాయకులు అసలు ఇంత చదువుకుని ఖాళీగా ఉన్న యువతకు ప్రభుత్వ కొలువుల గురించి మాట్లాడక పోవడం ఆశ్చర్యానికి లోను చేస్తుంది. ఏదేమైనప్పటికీ యువత ఎంఎల్సీ ఎన్నికలలో ఎంత శాతం మంది ఓటును వినియోగించుకుంటారో వేచి చూడాల్సిందే.


# మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్

# కమిషనర్ అరుణ శ్రీ పై ఎంపీ ఫిర్యాదు



**గోదావరిఖని** పట్టణంలో 25 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బ్రాందీ షాపుల యజమానుల మెప్పుకోసం భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీగడ్డం వంశీకృష్ణకి ఫిర్యాదు చేయడం జరిగింది శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎంపీ శ్రీగడ్డ వంశీకృష్ణని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది , దళిత బహుజన వర్గాలకు స్ఫూర్తినిచ్చే భారతరత్న రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహం 25 సంవత్సరాల క్రితం ఆనాడు ఆంధ్ర ప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తొలి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని దశాబ్దాల కాలం ఇక్కడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి కార్యక్రమాలతో పాటు ఇతర స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ గారికి వివరించడం జరిగింది అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన తర్వాత బ్రాందీ షాపుల నిర్వాహకులు తమ వ్యాపారం కోసం అంబేద్కర్ విగ్రహం వెనుక వైపు వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని, వాటికి అడ్డు ఉన్నదన్న కారణంగా పెద్దపెల్లి అదనపు జిల్లా కలెక్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్, శ్రీమతి,అరుణ శ్రీ వారు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కుట్రపూరితంగా కూల్చివేశారని ఎంపీ ఎంపీ గారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది , కూల్చివేసిన స్థలములో కానీ కూరగాయల మార్కెట్లో కానీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాలని లేఖలో కోరారు అదేవిధంగా మాజీ కేంద్రమంత్రి, పార్లమెంట్ ఉప నాయకులు స్వర్గీయ, కాకా,జీ వెంకటస్వామి గారి ఆర్థిక సహకారం అప్పటి ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న, శ్రీధర్ బాబు గారి సహకారంతో,, రామగుండం మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ బడికల రాజలింగం గారు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా కూల్చివేసేందుకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కుట్ర చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల విగ్రహం యధావిధిగా ఉంచి విగ్రహం చుట్టూ రోడ్డు వెడల్పు చేయించి సుందరీకరణ చేయించాలని చేయాలని విజ్ఞప్తి చేశారు, పెద్దపెల్లి శ్రీ గడ్డం వంశీకృష్ణని కలిసిన వారిలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ బొంకూరి మధు గారు, జాతీయ కార్యదర్శి శ్రీ కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ,మైస రాజేష్ శ్రీ, కాంపల్లి సతీష్ , రాష్ట్ర నాయకులు శ్రీమంతెన లింగయ్య, శ్రీ ఇరుగురాల కిష్టయ్య శ్రీ, గద్దల శశిభూషణ్ శ్రీ, బూడిద మహేందర్ గారు,తదితరులున్నారు,

# వెలుగు ఉద్యోగులు వెలుగుతున్నారొచ్




**నిజామాబాద్ ( మన వెలుగు ) ఫిబ్రవరి 22 :** బాల్కొండ నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో పేదరిక నిర్మూలన సంస్థకు చెందిన వెలుగు కార్యాలయం ఉంది,ఇందులో పని చేసేఉద్యోగులు ఒకప్పుడు తినడానికి తిండి లేని రోజు పస్తు ఉండే వారు నేడు కోట్లాది రూపాయలను అధిపతులౌతు న్నా సంఘటన వెలుగు లోకి వచ్చింది.వివరాలు ఇలా ఉన్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంల ఆర్థిక సహాయంతో తెలంగాణ ప్రభుత్వంలో అత్యంత నిరుపేద మహిళలకు పావలా వడ్డీ ని ఇస్తూ ఆయా గ్రామాల్లో మహిళలకు ఆర్థిక%శీ%గా ఎదగాలనే ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రారంభించారు. బాల్కొండ వెలుగు కార్యాలయంలో ఏ.పీ.వో గంగాధర్ ,సీ.సీ విజయలక్ష్మి కొన్ని సంవ్సరాల నుండి పని చేస్తున్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో 10 మందితో మహిళ సంగం (డ్వాక్రా) గ్రూప్ సంఘానికి వెలుగు ద్వారా సిఫారసుతో జాతీయ బ్యాంకు నుండి ఆయా సంఘాలకు "పావలా" వడ్డీ రూపంలో 10 లక్షలు రుణాలుగా ఇస్తారు ఇందుకు గాను దాదాపు 20 వేల నుండి 30 వేల వరకు ప్రతి డ్వాక్రా సంగం నుండి "అమ్మమ్మాయా" రూపంలో నజరానా గా దర్జాగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇలా గుట్ట చప్పుడు కాకుండా ఈ వ్యవహారం బాహాటంగా నడుస్తూదనీ కొన్ని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నారు.

**ప్రశ్నిస్తే పోలీసు కేసులా.... ?**

విద్యాపరంగా అన్ని తెలిసిన మహిళా సంగం ప్రతినిధులు

పావలా వడ్డీ ద్వారా 10 లక్షలు ఇప్పించినందుకు 20 వెలు ఇవ్వాల్సిందే నని వెలుగు సిబ్బంది వేధిస్తున్నారని ఇలా ఇవ్వకుంటే బ్యాంకులో తమ ఖాతా ను "బ్లాక్ చేస్తున్నారని" మండలంలోని సరస్వతి, గంగా జమున గ్రూప్ సభ్యురాల్లు మా ప్రతినిధులతో వాపోయారు.ఇది ఇలా ఉండగా ప్రస్తుతం వెలుగు లో పని చేసే ఉద్యోగులు ఒకప్పుడు తినడానికి పస్తు లుండే వారని నేడు కోట్లాది రూపాయలకు అధిపతులై నారని తెలుస్తుంది. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల వెలుగు లో పని చేసే అటెండర్ నుండి ఉన్నతాధికారుల నివాసాలపై "పోలీసు నిఘా" విభాగం తో పాటు ఏ.సీ.బి నిఘా వేసి విచారణ చేస్తే నిజ నిజాలు బయటకి వస్తాయని పలు మహిళా సంఘాల వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

**వ్యాపారాలు లేని మహిళా సంఘాలు....!**

వెలుగు ద్వారా లక్షల్లో పావలా వడ్డిగా తీసుకున్న మహిళా సంఘాలు స్వయం ఉపాది పథకం కింద కిరాణ దుకాణం ,లేదా ప్రజా సంబద క్యాంటీన్,లేదా ఏదైనా వ్యాపారం చేసుకోవచ్చు.కానీ కొందరు వెలుగు ద్వారా తీసుకున్న రూపాయలు ఏలాంటి వ్యాపారం చేయకుండానే ఓపెన్ మార్కెట్ లో నూటికి 2 నుండి 5 రూపాయలు వడ్డీలు నడిపిస్తున్నారు.

**మస్కట్ వడ్డీ వ్యాపారమా... ?**

మండలంలో ప్రతి గ్రామంలో పావలా వడ్డీ గా 10 లక్షలు పొందిన మహిళా సంఘాలు ఎలాంటి స్వయం సేవక వృత్తుల దుకాణాలు తెరవకుండానే విదేశాలకు వెళ్లే వాళ్లకు నూటికి 5 రూపాయల మస్కట్ వడ్డీ వ్యాపారాలు చేస్తున్నారు.ఇలాంటి సంఘాల వారికే వెలుగు సిబ్బందికి స్వయం శక్తి దుకాణాలు ఉన్నట్లు ఫోటోలు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు.ఇలా "మస్కట్ వడ్డీ వ్యాపారం చేసే గ్రూపులకు వెలుగు సిబ్బంది ప్రోచ్చహాం ఇస్తుందటం వల్ల ఆయా మహిళా సంఘాల వారు నాజరణగా దాదాపు 50 వెలవరకు సమర్పించు కుంటున్నట్లు తెలుస్తుంది.ఇలా వెలుగు సిబ్బంది.వ్యవహారం ముడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగి పోతున్నారు. దీంతో ప్రభుత్వం ఆశించిన మహిళా అభివృద్ధి లక్ష్యం నెరవేరే కుండానే విచ్చల విడిగా వడ్డీ వ్యాపారులు మండలంలో కొనసాగుతున్నాయి.

**75 లక్షలతో ఉదయించిన సునీత...!**

బాల్కొండ లో 2011-12 ఆర్థిక సంవత్సరంలో వెలుగు లో సీ.ఏ.గా పని చేసిన శ్రీమతి సునీత మహిళా సంఘాల డబ్బులు రూ.,75 లక్షలు స్వాహా చేసి కామారెడ్డి జిల్లాకు పారిపోయింది.ఈమెపై అప్పట్లో పోలీసు ఎఫ్. ఐ .ఆర్ కూడా నమోదు అయిన ఎత్తుకెళ్లిన 75 లక్షలు రికవరీ కాలేదని తెలుస్తుంది.బాల్కొండ ఆంధ్ర బ్యాంకు లో వివరాలు అన్ని యున్నాయి.ఒక వైపు బ్యాంకు సిబ్బంది కూడా వెలుగు ద్వారా లావా దేవీలకు అండదండలు ఉన్నట్లు తెలుస్తుంది.75 లక్షలతో ఉండయించిన సునీత కామారెడ్డి జిల్లాలో పని చేస్తూ ఉంది.ఈమే పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెలుగు ఉన్నతిథికారులు వ్యవహరిస్తున్నారంటే జిల్లా వెలుగు ద్వారా ఎన్ని కోట్లు టర్నోవర్ అవుతుందనేది ప్రశ్నగా ఉంది.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేదరిక నిర్మూలన విభాగాన్ని ప్రక్షలని చేయవలసిందే నని పలు సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు.

**అందుబాటులో లేని వెలుగు ఉద్యోగి...!**

బాల్కొండ లో వెలుగు కార్యాలయంలో జరుగుతున్న అవినీతి పై వివరణ కోరేందుకు పలు మర్లుగా విలేకరులు వెళ్ళగా అందుబాటులో ఉండటం లేదు.పైగా మహా కుంభ మెలకు వెళ్లారని కొందరు, లీవులో ఉన్నారని మరి కొందరు జవాబును ఇస్తున్నారు.

# మద్యం మత్తులో పోలీసుల పైకి దూసుకెళ్లిన వాహనం

## - వాహన తనిఖీలు చేస్తున్న ఏఎస్ఐ కి తీవ్ర గాయలు



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** వాహన తనిఖీలు చేస్తున్న పోలీసుల పైకి మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి ఢీకొట్టడంతో ఏ ఎస్ ఐకి తీవ్ర గాయాలు కాగా ఢీకొట్టిన వాహనం పై ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా తీవ్ర గాయాల పాలైన సంఘటన రాత్రి జగిత్యాల లో చోటు చేసుకుంది.జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఏఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బంది తో కలిసి గొల్లపల్లి రోడ్డులో వాహనాల తనిఖీలు చేపట్టారు. పెగడపల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన బక్కయ్య, అంజయ్య లు మద్యం సేవించి ద్విచక్రవాహనంపై జగిత్యాలకు వస్తుండగా, రోడ్డు పై తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. మద్యం మత్తులో ఉన్న వారు పోలీసులకు దొరకవద్దని తమ వాహనాన్ని ఆపకుండా వెళ్లే ప్రయత్నంలో రోడ్డు మీద వాహనాలు ఆపుతున్న ఏఎస్ఐ శంకర్ ను వాహనం తో ఢీకొట్టారు. దాంతో ఏఎస్ఐ తలకు, కాలికి తీవ్ర గాయాలు కాగా, వాహనం పై ఉన్న బక్కయ్య, ఆంజయ్య లకు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు పై గాయాలతో పడిపోయిన ఏఎస్ఐ,బక్కయ్య, అంజయ్య ను చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# పెద్దాపూర్ గురుకులంలో జిల్లా కలెక్టర్ బాస



**కోరుట్ల (మన వెలుగు) ఫిబ్రవరి 22:** జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బస చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు బోధించిన పాఠాలను కలెక్టర్ శ్రద్ధగా విన్నారు. విద్యార్థుల పనితీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. దీంతోపాటు నిద్రించే సమయంలో విద్యార్థులతోనూ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని వ్పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పర్యవేక్షించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గురుకులంలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శుచి, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. వంటకు నాణ్యమైన సరుకులను వాడాలని, పిల్లల భోజనం విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.

# పటిష్టమైన ప్రణాళికతో, ప్రశాంత

# వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

## - ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు, సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో డిఎస్పి లు, సి.ఐ పోలింగ్ రోజు,పోలింగ్ ముగిసిన తరువాత భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ .. ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు. ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం అని పోలింగ్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి గారు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను కాపాడడం, ఎన్నికల నియమావళి పాటించబడేలా చూడడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడం వంటి బాధ్యతలు పోలీస్ అధికారులపై ఉంటుందని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే శాసన మండలి ఎన్నికల ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని, ఇతర శాఖలతో సమన్వయంతో చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 71 పోలింగ్ కేంద్రలో 36,423 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందని అన్నారు. జిల్లా ప్రజలు మరియు ఓటర్లు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి గారు కోరారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పి లు రఘు చందర్, రాములు,ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ సి.ఐ లు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ వేణు పాల్గొన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ఆర్టీసీ అధికారులు... విద్యార్థులపై చిన్న చూపు

## - చదువులకు దూరమైతున్న విద్యార్థులు



**కామారెడ్డి (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** లింగంపేట్ మండల నుండి గాంధారి వరకు ఆర్టీసీ బస్సులు మూడు ట్రిప్పులు ఆర్టీసీ బస్సు నడపాల్సి ఉంది కానీ ఆర్టీసీ డిఎం లింగంపేట్ నుండి గాంధారి వరకు ఉదయం మరియు సాయంత్రం ఒకటి ట్రిప్పు వస్తుందని అది కరెక్ట్ టైం కు ఆర్టిసి బస్సు రావడంలేదని. ఆర్టీసీ బస్సు కోసం సాయంత్రం నాలుగు పది నుండి రాత్రి 7 గంటల వరకు వేచి చూస్తున్నామని. ఆర్టీసీ డి ఎం కు ఎన్నిసార్లు విన్నవిచ్చిన స్పందించడం లేదని విద్యార్థులు అంటున్నారు రామలక్ష్మణ పల్లె విద్యార్థులు గ్రామస్తులు కామారెడ్డి డిఎం కి ఎన్నిసార్లు వినతి పత్రం అందజేసిన ఏమాత్రం స్పందించడం లేదని రామలక్ష్మణ పల్లె వాళ్ళు నల్లమడుగు స్కూల్ కి 150 మంది పిల్లల్ని నిత్యం చదువుకోవడానికి వెళుతుంటారు స్కూల్ పిల్లల టయానికి బస్సు పంపండి అని కామారెడ్డి ఆర్టీసీ డిఎం కి మొరపెట్టుకుంటే మేడం మాటలు నేను వెయ్యను మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అవసరమైతే నన్ను ట్రాన్స్ఫర్ చేయండి కానీ నేను బస్సు పంపే పరిస్థితి లేదు అని కరాకాటిగ తన మొండి వైఖరిని వెల్లడించడంతో కలెక్టర్ కి విన్నవించడానికి గ్రామం నుండి 100 మందితో గ్రామ పెద్దలు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు కామారెడ్డి ఆర్టీసీ డిఎం కు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఫోన్ ద్వారా లింగంపేట్ నుండి గాంధారి కి మూడు ట్రిప్పులు ఆర్టీసీ బస్సు నడపాలని ఫోన్ ద్వారా ఆర్టీసీ డిఎంకు సమాచారం ఇవ్వగా వేస్తానని చెప్పి ఇప్పుడు ఆర్టీసీ బస్సు మూడు ట్రిప్పులు కాదు ఒక్క ట్రిప్పు కూడా ఆర్టీసీ బస్సు టైం కు రావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు కామారెడ్డి ఆర్టీసీ డిఎం ఇకనైనా స్పందించి ఆర్టీసీ బస్సు నల్లమడుగు గాంధారి రోడ్ గుండా ఒక్క రోజుకు ఐదు ట్రిప్పులు తగ్గకుండా వేస్తే బాగుంటుందని గ్రామస్తులు విద్యార్థులు డిమాండ్ చేశారు బస్సు వెయ్యకుంటే కామారెడ్డి బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో ధర్నాలకు వస్తామని విద్యార్థులు హెచ్చరించారు వారి వెంట గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మహాశివరాత్రి ఉపవాసం ఎలా చేయాలి..?



మహాశివరాత్రి శివుడికి ఎంతో ప్రీతికరమైన పర్వదినం. ఈ రోజున భక్తులు శివుడికి అభిషేకాలు చేస్తారు. ఉపవాసం ఉంటారు. రాత్రంతా జాగరణ చేస్తారు. శివనామ స్మరణతో రోజంతా గడుపుతారు. మహాశివరాత్రి కేవలం పండుగే కాదు.. ధ్యానానికి కూడా మంచి సమయం. ఈ రోజు ఉపవాసం ఉండటం వల్ల జీర్ణక్రియ బాగుంటుందని శాస్త్రాలు, పురాతన విజ్ఞానం చెబుతున్నాయి. ఉపవాసం ఆధ్యాత్మికంగా ఎదగడానికి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. ఇది మనిషిని నిశ్చలంగా ఉంచడానికి, మనసును శుద్ధి చేయడానికి చక్కని ఉపాయం. శివరాత్రి వంటి పర్వదినాల్లో ఉపవాసం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. చంద్రుని ప్రభావం.. మన శరీరంలో 70 శాతం నీరు ఉంటుంది. చంద్రుడు సముద్రంలో అలలను ప్రభావితం చేసినట్లే మన శరీరంలో జీర్ణక్రియ, మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తాడు. ఉపవాసం ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.మనసు, శరీరం స్థిరంగా ఉంటాయి.. ఉపవాసం, ధ్యానం, మంత్రోచ్చారణలు ఆందోళన, చంచలత్వం వంటి మనోవికారాలను తగ్గిస్తాయి. మనసును, శరీరాన్ని స్థిరపరుస్తాయి. శరీరంలోని వ్యర్థాలు తొలగుతాయి.. ఉపవాసం వల్ల శరీరంలో పేరుకున్న వ్యర్థాలు నశిస్తాయి. జీర్ణం కాని ఆహారాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.జీర్ణ వ్యవస్థకు విశ్రాంతి.. కొంత సమయం ఆహారం తీసుకోకపోవడం వల్ల జీర్ణ అవయవాలకు విశ్రాంతి లభిస్తుంది. జీర్ణాశయం ఉత్తేజితమవుతుంది. జీర్ణ ప్రక్రియ మెరుగుపడుతుంది.మానసిక స్పష్టత.. ఖాళీ కడుపుతో ఉండటం వల్ల మానసిక స్పష్టత చేకూరుతుంది. మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ఏకాగ్రత, సంకల్ప శక్తి పెరుగుతాయి.ఇన్సులిన్ నియంత్రణ.. ఉపవాసం ఇన్సులిన్ స్థాయిని నియంత్రిస్తుంది. రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ఇది హైపర్ టెన్షన్ తో బాధపడుతున్న వారికి చాలా మంచిది. ఉపవాసం ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. శరీరంలో శక్తి పెరుగుతుంది. అంతర్గత శాంతి, జ్ఞానోదయాలు కలుగుతాయి. మహాశివరాత్రి రోజు మంత్ర జపం, ధ్యానం, జాగరణ చేయడం వల్ల ఆధ్యాత్మిక అవగాహన పెరుగుతుంది. మానసిక స్థిరత్వం కలుగుతుంది. ఆధ్యాత్మికంగా ఎదగడానికి సహాయపడుతుంది. అందుకే మన ఋషులు, ఆధునిక శాస్త్రవేత్తలు కూడా ఉపవాసాన్ని శరీరానికి చేసే చికిత్సగా గుర్తించారు. మన శక్తి, స్థాయిని బట్టి ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి ఉపవాసం చేయాలి. నిర్జల ఉపవాసం.. 24 గంటల పాటు ఆహారం, నీరు కూడా తీసుకోకూడదు. ఆరోగ్యం సహకరిస్తేనే ఈ ఉపవాసం చేయాలి.

# పిల్లలను తెలివిగా పెంచడం ఎలా..?



పిల్లలు మన భవిష్యత్తు. వారిని తెలివిగా, ఆరోగ్యంగా, సంతోషంగా పెంచడం ప్రతి తల్లిదండ్రి లక్ష్యం. పిల్లలు బుద్ధిమంతులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలంటే సరైన మార్గదర్శకత్వం, ఆచరణ అవసరం. పిల్లలకు చిన్నప్పటి నుంచే చదవాలనే అలవాటు పెట్టడం, ప్రశ్నలకు సమాధానం చెప్పడం, విద్యకు సంబంధించిన ఆటలను ప్రోత్సహించడం చాలా ముఖ్యం. సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు, సమతుల్య పోషకాహారం, మంచి నిద్ర అలవాట్లు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి అవసరం. మొబైల్ వాడకాన్ని తగ్గించి వారితో మాట్లాడడం, ప్రేమ, ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చు. ఈ సూచనలను పాటించడం ద్వారా పిల్లలను తెలివిగా సంస్కారవంతంగా తీర్చిదిద్దవచ్చు. పిల్లలకు చదివే అలవాటును చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలి. పుస్తకాలు జ్ఞానాన్ని పెంచడమే కాకుండా ఊహాశక్తిని, సృజనాత్మకతను, విమర్శనాత్మక ఆలోచనలను కూడా అభివృద్ధి చేస్తాయి. పిల్లల వయసుకు తగిన పుస్తకాలను ఎంపిక చేసి, వారితో కలిసి చదవండి. చదవడం పట్ల వారికి ఆసక్తి కలిగేలా ప్రోత్సహించండి. గ్రంథాలయాలకు తీసుకెళ్లడం, పుస్తక పఠనం గురించి చర్చించడం వంటివి పిల్లల్లో చదవాలనే ఆసక్తిని పెంచుతాయి. పిల్లల్లో కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచడం చాలా ముఖ్యం. వారి ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పండి. వారిని చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గమనించమని, అర్థం చేసుకోవాలని ప్రోత్సహించండి. పిల్లలకు సమస్య పరిష్కార నైపుణ్యాలను నేర్పించండి. దీనివల్ల వారు తమ సమస్యలను స్వయంగా పరిష్కరించుకునే సామర్థ్యాన్ని పొందుతారు. ఆటలు పిల్లల ఎదుగుదలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. విద్యా ఆటలు పిల్లల తార్కిక సామర్థ్యాలను, సమస్య పరిష్కార నైపుణ్యాలను, జ్ఞాపకశక్తిని అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి. బోర్డ్ గేమ్‌లు, పజిల్స్, బ్లాక్స్ వంటి ఆటలు పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పిల్లల సృజనాత్మకతను వెలికి తీయడానికి వారికి అవకాశం ఇవ్వాలి. వారిని బొమ్మలు వేయడం, రంగులు వేయడం, పాటలు పాడటం, కథలు రాయడం వంటి కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించండి. సంగీత వాయిద్యాలు నేర్చుకోవడం కూడా పిల్లల సృజనాత్మకతను పెంపొందించడానికి సహాయపడుతుంది. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి సమతుల్య పోషకాహారం చాలా అవసరం. వారికి అన్ని రకాల పోషకాలు అందేలా చూడాలి. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ప్రోటీన్లు, పాల ఉత్పత్తులు పిల్లల ఆహారంలో తప్పనిసరిగా ఉండాలి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారం మెదడు అభివృద్ధికి చాలా మంచిది. పిల్లలతో ఎక్కువగా మాట్లాడటం వల్ల వారి భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయి. వారితో వివిధ విషయాల గురించి చర్చించండి. వారి అభిప్రాయాలను తెలుసుకోండి. ఇది వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తుంది. పిల్లలు మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కువగా ఉపయోగించకుండా చూడాలి. స్క్రీన్ టైమ్ ను తగ్గించి, ఆరుబయట ఆడుకోవడానికి, పుస్తకాలు చదవడానికి, కుటుంబంతో గడపడానికి ప్రోత్సహించాలి. పిల్లలకు తగినంత నిద్ర చాలా అవసరం. నిద్ర లేకపోవడం వల్ల వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రభావం పడుతుంది. పిల్లలకు రాత్రిపూట తొందరగా నిద్రపోయే అలవాటును అలవాటు చేయాలి. పిల్లలకు తల్లిదండ్రుల ప్రేమ, ప్రోత్సాహం చాలా అవసరం. వారిని ఎప్పుడూ ప్రోత్సహించండి. వారి విజయాలను కొనియాడండి. వారి తప్పులను క్షమించి, వాటిని సరిదిద్దుకోవడానికి సహాయపడండి. పిల్లలతో సమయం గడపడం, వారితో కలిసి ఆడటం, వారితో మాట్లాడటం వంటివి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. పిల్లల పెంపకం అనేది ఒక నిరంతర ప్రక్రియ. తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలను అర్థం చేసుకుని వారికి సరైన మార్గదర్శకత్వం అందించాలి. పైన పేర్కొన్న సూచనలను పాటించడం ద్వారా మీరు మీ పిల్లలను తెలివిగా, ఆరోగ్యంగా, సంతోషంగా పెంచవచ్చు.

# కన్నవారిని విస్మరించే కారుణ్య ఉద్యోగులు జాగ్రత్త



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 22 :** కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద నియామకమైన కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులు ,కూతుర్లు అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ ప్రకారం సస్పెన్షన్ లేదా ఆ ఉద్యోగం నుంచి తొలగించ బడుతారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హితవు చెప్పారు.శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం లో జిల్లాలోని కథలాపూర్, జగిత్యాల మండలాలకు చెందిన ఇద్దరు అనారోగ్య కారుణ్య నియామక ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషించక పోవడంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై ఆ ఉద్యోగులను పిలిపించిన హరి ఆశోక్ కుమార్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ పై, వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. కౌన్సెలింగ్ కు స్పందించిన ఆ ఉద్యోగులు స్టాంపు పేపర్ పై తమ తల్లిదండ్రులను ఏ లోటు లేకుండా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆ తల్లిదండ్రులు హరి ఆశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కౌన్సెలింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ ప్రతినిధులు పబ్బా శివానందం,జీ.రాజ్ మోహన్,వెల్ముల ప్రకాష్ రావు,పి.హన్మంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# పరాన్నజీవులనటం సరికాదు నిరాశ్రయులపై అలాంటి వ్యాఖ్యలు అన్యాయం



**న్యూఢిల్లీ :** ఉచితాల విషయంలో నిరాశ్రయులనుద్దేశిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మాజీ బ్యూరోక్రాట్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. వారిని పరాన్నజీవులుగా పిలవటాన్ని తప్పుబట్టారు. ఈమేరకు రిటైర్డ్ సివిల్ సర్వెంట్లు, దౌత్యవేత్తలు ఆయనకు బహిరంగ లేఖను రాశారు. పిటిషన్ విచారణ సందర్భంగా ఈనెల 12న జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను వారు లేవనెత్తారు. "ఇలా అంటున్నందుకు క్షమించాలి, వీరిని ప్రధాన స్రవంతి సమాజంలో భాగం చేయకుండా, ఒక తరగతి పరాన్నజీవులను మనం తయారు చేయటం లేదా?" అని గవారు.. పిటిషన్ విచారణ సందర్భంగా వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. నిరాశ్రయుల విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ మాజీ బ్యూరోక్రాట్లు తమ బహిరంగ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రభుత్వ విధుల వైఫల్యం కారణంగా పేదరికంలోకి నెట్టివేయబడినవారే నిరాశ్రయులు. ఈ విధులలో తగిన ఇళ్లు, పని, గృహ, లైంగిక వేధింపుల నుంచి రక్షణర, సామాజిక భద్రత, ఆహారం, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రత్యేకించి పిల్లల కోసం సురక్షింత, సంతోషకర పరిస్థితుల్లో విద్యాహక్కు ఉన్నాయి. అసంఘటిత కార్మికుల్లో నిరాశ్రయులైన మహిళలు, పురుషులు 'అత్యంత అభద్రత' ఉన్నారు. వారు ప్రతిరోజూ తక్కువ మొత్తానికే పని చేస్తున్నారు" అని మాజీ బ్యూరోక్రాట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని సంపన్నులకు ఆదాయ పన్ను మినహాయింపులు, పెద్ద కంపెనీలకు రుణ మాఫీలు, ట్యాక్స్ హాలీడేస్‌లను ఉచితాలుగా పరిగణించకుండా.. మన పౌరులకు ఇండ్లు, సామాజిక భద్రత, పని భద్రత, ఆరోగ్య సంరక్షణపై ప్రజా ధనాన్ని ఖర్చు చేయటాన్ని ఉచితాలుగా పరిగణించటం ఆశ్చర్యకరమని వారు వివరించారు. దేంలోని నిరాశ్రయులు అత్యంత ప్రమాదకర పరిస్థితులలో జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 1కు కట్టుబడి ప్రభుత్వాలు తమ బాధ్యతలు నిర్వర్తించాలేనీ, నిరాశ్రయులకు నైట్ షెల్టర్లు కల్పించాలన్న సుప్రీంకోర్టు గత తీర్పును ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

# కల్తీ నెయ్యిని గుర్తించడం ఎలా..?



నెయ్యి మన ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మార్కెట్లో కల్తీ నెయ్యి ఎక్కువగా లభిస్తోంది. కల్తీ నెయ్యిని తినడం వల్ల జీర్ణ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, అలెర్జీలు రావచ్చు. ఇంట్లోనే నెయ్యి స్వచ్ఛమైందో, కల్తీ అయిందో తెలుసుకోవడానికి కొన్ని సులభమైన పద్ధతులు ఉన్నాయి. నెయ్యిని వేడి చేసి చూడటం, నీటిలో వేయడం, అరచేతిలో రుద్దడం, ఫ్రిజ్‌లో ఉంచడం వంటి పరీక్షల ద్వారా నెయ్యి స్వచ్ఛతను గుర్తించవచ్చు. స్వచ్ఛమైన నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు నమ్మదగిన బ్రాండ్‌ను ఎంచుకోవడం, దాని రంగు, వాసన, లేబుల్‌ను పరిశీలించడం చాలా ముఖ్యం. ఒక పాత్రలో కొద్దిగా నెయ్యిని వేడి చేయండి. నెయ్యి రంగు మారితే లేదా పొగ వస్తే అది కల్తీ నెయ్యి అయి ఉండవచ్చు. స్వచ్ఛమైన నెయ్యి వేడి చేసినప్పుడు రంగు మారదు. కొద్దిగా నెయ్యిని మీ అరచేతిలో వేసుకోండి. అది వెంటనే కరిగిపోతే స్వచ్ఛమైనది. కరగకపోతే లేదా జిడ్డుగా అనిపిస్తే కల్తీ అయి ఉండవచ్చు. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కొద్దిగా నెయ్యి వేయండి. స్వచ్ఛమైన నెయ్యి నీటిలో కరిగిపోతుంది. కల్తీ నెయ్యి నీటిపై తేలుతుంది లేదా గడ్డకడుతుంది. కల్తీ నెయ్యి రుచి కొంచెం చేదుగా ఉంటుంది. స్వచ్ఛమైన నెయ్యి రుచి తియ్యగా ఉంటుంది. నెయ్యిని ఫ్రిజ్‌లో పెడితే గడ్డకట్టాలి. కల్తీ నెయ్యి ఫ్రిజ్‌లో పెట్టినప్పటికీ గడ్డకట్టదు. కల్తీ నెయ్యిని తీసుకోవడం వల్ల పోషకాహార లోపం వస్తుంది. జీర్ణ సంబంధిత సమస్యలు, గుండె జబ్బులు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇంకా కల్తీ నెయ్యి వల్ల అలెర్జీలు కూడా వస్తాయి. వాసన చూడండి.. స్వచ్ఛమైన నెయ్యికి ఆహ్లాదకరమైన వాసన ఉంటుంది. కల్తీ నెయ్యికి వాసన ఉండదు లేదా కొంచెం భిన్నంగా ఉంటుంది. రంగు చూడండి.. స్వచ్ఛమైన నెయ్యి లేత పసుపు రంగులో ఉంటుంది. కల్తీ నెయ్యి రంగు కొంచెం ముదురుగా లేదా తెల్లగా ఉంటుంది.


# కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయా..?



ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగించబడుతుంది. మునగ ఆకుల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. అదనంగా ఇందులో ఫైబర్, విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మునగ ఆకులు పొడిచేసుకొని పాలలో కలిపి తాగడం వల్ల, పలు ఆరోగ్య సమస్యలనుంచి ఉపశమనం లభిస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. మునగ ఆకులతో తయారు చేసిన పొడిని తినడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది, జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. ముఖ్యంగా మునగ ఆకుల పొడిని పాలల్లో కలిపి తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం ఎముకలను బలోపేతం చేస్తాయి. ప్రతి రోజూ సాయంత్రం టీకి బదులుగా పాలలో మునగ పొడి కలిపి తాగడం వల్ల ఎముకలు, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగపొడి మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. మునగపొడిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్‌తో బాధపడేవారు కూడా మునగ పొడిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పొడి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ పొడిని ప్రతి ఉదయం లేదా సాయంత్రం గోరువెచ్చని పాలు లేదా నీళ్లలో కలిపి తాగాలి. రోగనిరోధక శక్తిని పెంచడానికి మునగ పొడిని ఆహారంలో తీసుకోవచ్చు.

## భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు

# యువరాజ్ సింగ్ భారీ అంచనా..!



ఫిబ్రవరి 23న భారత్-పాకిస్థాన్ మధ్య హైవోల్టేజీ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది. దీని కోసం ఇరు జట్లు దుబాయ్‌లో ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నాయి. ఈ టోర్నీలో ఇప్పటి వరకు ఇరు జట్లు ఒక్కో మ్యాచ్ ఆడాయి. తొలి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించగా, తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. రేపు జరగబోయే భారత్- పాక్ మ్యాచ్‌కి సంబంధించి టీమిండియా మాజీ వెటరన్ క్రికెటర్ యువరాజ్ సింగ్.. కెప్టెన్ రోహిత్ శర్మ గురించి పెద్ద అంచనా వేసాడు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై ఇరు దేశాల మాజీ క్రికెటర్లు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. ఇప్పుడు భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ జియో హాట్‌స్టార్ గ్రేటెస్ట్ రివాల్రీ రిటర్న్స్ ఎపిసోడ్‌లో కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ ఫామ్‌లో ఉంటే అతను 60 బంతుల్లో కూడా సెంచరీ సాధించగలడు. ఒక్కసారి రోహిత్ బ్యాట్ మంచి ఫామ్‌లో ఉంటే అతను ఫోర్లతోనే కాకుండా సిక్సర్లతో కూడా ఆటను ముందుకు తీసుకువెళతాడు. రోహిత్ అత్యుత్తమ షార్ట్ బాల్ ప్లేయర్ అని ప్రశంసించాడు. యువరాజ్ ఇంకా మాట్లాడుతూ.. రోహిత్‌కు ఎవరైనా గంటకు 145 నుండి 150 కిమీ వేగంతో బౌలింగ్ చేస్త అతను సులభంగా హుక్ చేయగల సామర్థ్యం కలిగి ఉంటాడు. అతని స్ట్రైక్ రేట్ ఎల్లప్పుడూ 120 నుండి 140 మధ్య ఉంటుంది. అతను ఒంటరిగా మ్యాచ్‌ను గెలిపించగలడు. రోహిత్ శర్మ నెమ్మదిగా ఫామ్‌లోకి వస్తున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ అద్భుత సెంచరీ సాధించాడు. దీని తర్వాత బంగ్లాదేశ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ 36 బంతుల్లో 41 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు అభిమానులు పాకిస్తాన్‌పై హిట్‌మ్యాన్ నుండి గొప్ప ఇన్నింగ్స్‌ను ఆశిస్తున్నారు. వన్డే క్రికెట్‌లో పాకిస్థాన్‌పై రోహిత్ శర్మకు అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు రోహిత్ పాకిస్తాన్‌తో 19 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో భారత కెప్టెన్ బ్యాటింగ్ చేస్తూ 873 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 2 సెంచరీలు, 8 అర్ధ సెంచరీలు సాధించాడు.

## పాకిస్థాన్‌పై అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్లు



రిటైర్డ్ అయిన సచిన్ టెండూల్కర్ పాకిస్తాన్‌పై వన్డేలో అత్యధికంగా 2526 పరుగులు చేశాడు. ప్రస్తుత భారత క్రికెటర్లలో పాకిస్థాన్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. భారతదేశం- పాకిస్తాన్ మధ్య క్రికెట్ పోటీ ప్రపంచంలోనే అత్యంత ఉత్తేజకరమైన పోటీలలో ఒకటి. ఈ రెండు జట్లు తలపడినప్పుడల్లా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది అభిమానులు ఈ గొప్ప మ్యాచ్‌ని చూడటానికి ఆసక్తిగా ఉన్నారు. ఫిబ్రవరి 23న ఇద్దరి మధ్య మరో సూపర్‌హిట్ మ్యాచ్ జరగనున్న మరో ఐసిసి టోర్నమెంట్‌లో ఇరు దేశాలు తలపడేందుకు ఆసక్తిగా ఉన్నాయి. పాకిస్థాన్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్లు ఎవరో చూద్దాం. రిటైర్డ్ అయిన సచిన్ టెండూల్కర్ పాకిస్తాన్‌పై వన్డేలో అత్యధికంగా 2526 పరుగులు చేశాడు. ప్రస్తుత భారత క్రికెటర్లలో పాకిస్థాన్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. పాకిస్థాన్‌పై 19 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 51.35 సగటుతో 873 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఎనిమిది అర్ధసెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ గురించి మాట్లాడుకుంటే.. పాకిస్తాన్‌తో 16 వన్డే మ్యాచ్‌లలో 52.15 అద్భుతమైన సగటుతో 678 పరుగులు చేశాడు. ఈ సమయంలో కోహ్లీ మూడు సెంచరీలు, రెండు అర్ధసెంచరీలు చేశాడు. ఇందులో అతని అత్యధిక స్కోరు 183 పరుగులు. పాకిస్థాన్ గురించి చెప్పాలంటే పాక్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ భారత్‌పై ఎనిమిది మ్యాచ్‌ల్లో 218 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుండి కేవలం ఒక అర్ధ సెంచరీ మాత్రమే వచ్చింది. 50 పరుగులు అతని అత్యధిక స్కోరు. దుబాయ్ గడ్డపై ఇప్పటి వరకు భారత జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఇక్కడ ఆడిన 7 వన్డేల్లో భారత్ 6 విజయాలు సాధించగా, ఒక మ్యాచ్ టై అయింది. ఈ మైదానంలో పాకిస్థాన్‌తో రెండు మ్యాచ్‌లు ఆడిన టీమిండియా.. రెండింటిలోనూ విజయం సాధించింది.

## బెంగళూరుకు ముంబయి ఝలక్



మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో మరో ఉత్కంఠ పోరు జరిగింది. చివరి ఓవర్ వరకు హెూరాహెూరీగా సాగిన ఈ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ నాలుగు వికెట్ల తేడాతో బెంగళూరుపై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 167పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని ముంబయి జట్టు 19.5ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ముంబయి జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(50), స్కీవర్ బ్రంట్(42), అమన్‌జ్యోత్ కౌర్(34) కీలకపాత్ర పోషించారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ కెప్టెన్ మంధాన(25), హెూడ్జే(9) రఘ్వీ బిస్ట్(1), కనిక అహుజ(3) నిరాశపరిచారు. దీంతో బెంగళూరు జట్టు 57పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ఎలైసే పెర్రీ(81), రీచా ఘోష్(28) కలిసి 5వ వికెట్‌కు 50పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో ధాటిగా ఆడే క్రమంలో వారేహామ్(6), కిమ్ గ్రాత్(8) త్వరగా పెవిలియన్‌కు చేరారు. దీంతో బెంగళూరు జట్టు 167పరుగుల గౌరవప్రద స్కోర్ మాత్రమే చేయగల్గింది.

## ఇంట్లోకి గబ్బిలం వస్తే అశుభమా..?


ఎద్దల మాటలను పాటిస్తే మంచి జరుగుతుందని అనేక మంది నమ్ముతారు. హిందూ సంస్కృతిలో కొన్ని విశ్వాసాలు తరతరాలుగా కొనసాగుతున్నాయి. ఉదాహరణకు బల్లి మీద పడితే ఏమవుతుంది..? కాకి ఇంటి ముందు అరిస్తే ఏమవుతుంది..? లాంటి నమ్మకాల వెనుక కొన్ని ప్రత్యేకమైన అర్థాలు ఉన్నాయి. ఇంట్లోకి కొన్ని జంతువులు, పక్షులు ప్రవేశించినప్పుడు వాటి ప్రాముఖ్యత ఏంటో తెలుసుకోవడం ఆసక్తికరంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇంట్లోకి కాకి, గబ్బిలం వంటి జంతువులు వస్తుంటాయి. అయితే వీటి ప్రవేశం మంచిదా..? లేదా దేనికైనా సూచనగా ఉందా..? అనే విషయం తెలుసుకోవడం అవసరం. పెద్దల మాట ప్రకారం ఇల్లు దేవాలయంలా శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే మనశ్శాంతి తగ్గి గొడవలు జరుగుతాయని పురాణాల్లో చెప్పబడింది. ముఖ్యంగా ఇంట్లోకి కాకి వస్తే అది దరిద్రానికి సంకేతంగా భావించబడుతుంది. శనీశ్వరుడి వాహనంగా కాకిని పూజిస్తారు కానీ, అది ఇంట్లోకి రావడం శుభప్రదంగా పరిగణించరు. కొన్ని నమ్మకాల ప్రకారం కాకి ఇంట్లోకి వచ్చినప్పుడు చెడు వార్తలు వచ్చే అవకాశముందని భావిస్తారు. గబ్బిలం కూడా ఇంట్లోకి రావడం అశుభానికి సంకేతంగా చెబుతారు. ఇది చెడు శక్తులు ప్రభావం చూపుతున్నాయని సూచించవచ్చని జ్యోతిష నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గబ్బిలం ఇంట్లోకి ప్రవేశించడం వల్ల ఆ కుటుంబంలో సమస్యలు పెరిగే అవకాశముందని ఎలాంటి చెడు శక్తుల ప్రభావం ఉందో పరీక్షించుకోవాలని సూచిస్తారు. ఇలాంటి దోషాలను తొలగించేందుకు కొన్ని మార్గాలను అనుసరించాలని పెద్దలు సూచిస్తారు. ఇంట్లోకి గబ్బిలం లేదా కాకి ప్రవేశించినప్పుడు తదుపరి రోజు కుటుంబ సభ్యులందరూ తలస్నానం చేయాలి. స్నానం చేసేటప్పుడు గోమూత్రం, తులసి ఆకులు, కొంచెం మట్టి కలిపిన నీటిని ఉపయోగించడం మంచిదని చెబుతారు. ఇంటి మొత్తం శుభ్రం చేసేందుకు గోమూత్రం, పసుపు, కర్పూరం కలిపిన నీటిని ఉపయోగించి ఇల్లంతా శుభ్రపరచుకోవాలి. ఇంటి మధ్యలో బియ్యం పిండితో నక్షత్ర ఆకారంలో ముగ్గు వేసి దానిపై విస్తరాకును ఉంచాలి. ఆ విస్తరాకుపై సముద్ర ఉప్పు ఉంచి మట్టి ప్రమిదలో మూడు వత్తులు పెట్టి ఆముదం పోసి దీపాన్ని వెలిగించాలి. దీపం పూర్తిగా కరిగిన తర్వాత, విస్తరాకు, దీపం, ఉప్పును ఎవ్వరూ తొక్కని ప్రదేశంలో వదిలేయాలి.

## 74 ఏళ్ల తర్వాత చరిత్ర సృష్టించిన కేరళ



2024-25 రంజీ ట్రోఫీ ఫైనల్‌లో కేరళ జట్టు తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. కేరళ తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్‌కు అర్హత సాధించింది. సెమీస్‌లో గుజరాత్‌తో కేరళ తలపడి విజయం సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది. రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచ్ గుజరాత్, కేరళ మధ్య నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగింది. మ్యాచ్‌లో ఐదో రోజు మొదట గుజరాత్‌ను 455 పరుగులకు ఆలౌట్ చేసిన కేరళ, ఆ తర్వాత మ్యాచ్‌లో 2 పరుగుల ఆధిక్యంతో ఫైనల్‌లో చోటు దక్కించుకుంది. 74 ఏళ్ల రంజీ ట్రోఫీ చరిత్రలో కేరళ జట్టు ఎప్పుడూ ఫైనల్స్‌కు చేరుకోలేదు. కానీ ఇప్పుడు ఆ జట్టు, కేరళ అభిమానుల 74 ఏళ్ల నిరీక్షణ ముగిసింది. గుజరాత్‌ను ఓడించి కేరళ తొలిసారి ఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 457 పరుగులు చేసింది. కేరళ తరఫున బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మహ్మద్ అజారుద్దీన్ అత్యధికంగా 177 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇది కాకుండా కెప్టెన్ సచిన్ బేబీ 69 పరుగులు చేశాడు. కాగా, సల్మాన్ నిజార్ 52 పరుగులు చేశాడు. దీని తర్వాత మ్యాచ్ ఐదో రోజు తొలి ఇన్నింగ్స్‌లో గుజరాత్ జట్టు 455 పరుగులకు ఆలౌటైంది. కేరళ 2 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ ఆధిక్యం ఆధారంగా కేరళ మ్యాచ్‌లో విజయం సాధించింది. గుజరాత్ తరఫున తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన ప్రియాంక్ పంచల్ అత్యధిక ఇన్నింగ్స్‌లో 148 పరుగులు చేశాడు. జయమీత్ పటేల్ 79, ఆర్య దేశాయ్ 73 పరుగులు చేశారు. కేరళ నుంచి జలజ్ సక్సేనా, ఆదిత్య సర్వతే అద్భుత బౌలింగ్‌ను ప్రదర్శించారు. ఇద్దరు బౌలర్లు చెరో 4 వికెట్లు తీశారు.

## మిస్టరీ గర్ల్‌తో శిఖర్ ధావన్.. ఫొటోలు వైరల్



భారత మాజీ ఆటగాడు, క్రికెట్ ప్రపంచంలో గబ్బర్‌గా పేరుగాంచిన శిఖర్ ధావన్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటాడు. రీళ్లు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తూనే ఉన్నాడు. కాగా, గురువారం భారత్-బంగ్లాదేశ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ రెండో మ్యాచ్‌లో అతను మ్యాచ్‌ను ఆస్వాదిస్తూ కనిపించాడు. ఈ సమయంలో ధావన్ ఒక మిస్టరీ అమ్మాయితో స్టాండ్‌లో కూర్చుని కనిపించాడు. వీరిద్దరి ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వాస్తవానికి భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్ సమయంలో శిఖర్ ధావన్‌తో ఒక మిస్టరీ గర్ల్ కనిపించింది. ఇద్దరూ పక్కపక్కనే కూర్చుని మ్యాచ్‌ని ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పుడు, ఆ మిస్టరీ గర్ల్ ఎవరు? అనే ప్రశ్నకు ఎలాంటి సమాచారం లేదు. కానీ ఈ ఫోటో సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతోంది. దీనిపై వినియోగదారుల నుండి రకరకాల స్పందనలు కనిపిస్తున్నాయి. శిఖర్ ధావన్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుకుంటే.. శిఖర్ ధావన్- అయేషా అక్టోబర్ 2023లో విడాకులు తీసుకున్నారు. అయితే 2020 నుంచి ఇద్దరూ విడివిడిగా నివసిస్తున్నారు. విడాకుల తర్వాత కొడుకు జోరావర్ కూడా అయేషాతో కలిసి ఆస్ట్రేలియా వెళ్లాడు. తండ్రి కొడుకుల మధ్య దూరం ఉంది. అయితే తన కొడుకుపై తనకున్న ప్రేమను సోషల్ మీడియాలో వ్యక్తపరుస్తూనే ఉన్నాడు ధావన్. భారత మాజీ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ శిఖర్ ధావన్ ఆగస్టు 24, 2024న క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అతను అంతర్జాతీయ, దేశీయ క్రికెట్ రెండింటికీ రిటైర్మెంట్ ప్రకటించాడు. అతని క్రికెట్ కెరీర్ చాలా అద్భుతంగా ఉంది. ధావన్ క్రికెట్ కెరీర్‌లో మొత్తం 269 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 34 టెస్టులు, 137 %ాణ×%లు, 68 %ు%20 మ్యాచ్‌లు ఉన్నాయి. శిఖర్ మూడు ఫార్మాట్లలో కలిపి మొత్తం 10,867 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 55 అర్ధ సెంచరీలు, 24 సెంచరీ ఇన్నింగ్స్‌లు ఆడాడు.

## చేవ తగ్గని షమీ



టీమిండియాలో మహ్మద్ షమిది ప్రత్యేక స్థానం. జహీర్ ఖాన్ తర్వాత ఆ స్థాయి బౌలర్ షమినే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవైపు గాయాలు, మరోవైపు వ్యక్తిగత సమస్యలు వెంటాడినా షమి మాత్రం వెనుదిరిగి చూడలేదు. బరిలోకి దిగిన ప్రతిసారి జట్టును ముందుండి గెలిపించడంలో ఆరితేరాడు. తాజాగా పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లోనే సత్తా చాటాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా ఐదు వికెట్లను పడగొట్టి తనలో చేవ తగ్గలేదని నిరూపించాడు. ఐసిసి ట్రోఫీల్లో షమికి కళ్లు చెదిరే రికార్డు ఉంది. ఆడిన ప్రతి ఐసిసి టోర్నమెంట్‌లోనూ వికెట్ల పంట పండించడం అలవాటుగా మార్చుకున్నాడు. కిందటి వన్డే ప్రపంచకప్‌లో షమి అసాధారణ బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఒంటిచేత్తో జట్టును ఫైనల్‌కు చేర్చాడు. ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆ వరల్డ్‌కప్‌లోనే అత్యధిక వికెట్లను పడగొట్టిన బౌలర్‌గా షమి నిలిచాడు. అయితే వరల్డ్‌కప్ తర్వాత షమి గాయానికి గురయ్యాడు. కాలికి శస్త్ర చికిత్స జరగడంతో దాదాపు ఏడాదికి పైగా ఆటకు దూరం కావాల్సి వచ్చింది. సుదీర్ఘ కాలం పాటు క్రికెట్‌కు దూరంగా ఉండడంతో షమి మళ్లీ పూర్వవైభవం సాధించడం చాలా కష్టంతో కూడుకున్న అంశమని చాలా మంది క్రికెట్ విశ్లేషకులు జోస్యం చెప్పారు. అయితే అందరి అంచనాలను తారుమారు చేస్తూ షమి మళ్లీ గాడిలో పడ్డాడు. తొలుత దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటాడు. రంజీ మ్యాచ్‌లో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. బంతితోనే కాకుండా బ్యాట్‌తోనూ రాణించాడు. రంజీల్లో రాణించడంతో షమికి టీమిండియాలో చోటు దక్కింది. టి20లలో షమికి ఎక్కువ ఛాన్స్‌లు రాలేదు. అయితే వన్డే సిరీస్‌లోఎక్కువ అవకాశాలు లభించాయి. దీన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నాడు.

## ఆ విషయంలో సచిన్ కంటే విరాట్‌కే నా ఓటు

టీం ఇండియా డాషింగ్ బ్యాట్స్‌మెన్ వీరేంద్ర సెహ్వాగ్ ఆటతీరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రత్యర్థి ఎవరైనా సరే.. సెహ్వాగ్ బ్యాటింగ్‌కి దిగారంటే తొలి బంతి బౌండరీ దాటేసేది. అయితే సెహ్వాగ్‌కు భారత క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ అంటే విపరీతమైన గౌరవం. ఆయనతో కలిసి ఎన్నో మ్యాచ్‌లు ఆడిన సెహ్వాగ్ ఎప్పుడు బెస్ట్ బ్యాట్స్‌మెన్ ఎవరని ప్రశ్నిస్తే.. ముందుగా సచిన్ పేరే చెప్పేవారు. కానీ, ఒక విషయంలో మాత్రం సచిన్ కంటే విరాట్ బెస్ట్ అంటున్నారు సెహ్వాగ్. అదేంటంటే ఛేజింగ్ విషయంలో విరాట్ సచిన్ కంటే బెస్ట్ అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డారు. 'అందరి ఫేవరేట్, నాకు రోల్ మోడల్ సచిన్ టెండూల్కర్. ఆయనతో మైదానంలో నడుస్తుంటే.. సింహంతో నడిచినట్లు ఉండేది. ప్రతి ఒక్కరి చూపు ఆయనపై ఉండటంతో.. నేను ప్రశాంతంగా బ్యాటింగ్ చేసేవాడిని. కానీ, ఛేజింగ్ విషయంలో మాత్రం సచిన్ కంటే విరాట్ కోహ్లీనే బెస్ట్. 2011-12 నుంచి ఇప్పటివరకూ కోహ్లీలో చాలా మార్పు వచ్చింది. అతని ఫిట్‌నెస్, నిలకడ అద్భుతం' అని సెహ్వాగ్ అన్నారు.